# కీర్తిశేషుడు

గొల్లపూడి మారుతీరావు



శక్తి చాలని బరువును మోసుకువస్తున్న కట్టెలలారీ రోడ్డుపక్కన ఉన్న పల్లంలోకి జారిపోవడం – నూరుగజాలదూరం నుంచే తెలిసిందినాకు. దిగ్భ్రాంతుడనయి చూస్తుండగా లారీ మైలురాయికి తగిలి – చెట్టుకి ఢీకొని – పక్కకిఒరిగి, పల్టీలుతిరగడం – కట్టెలు పెద్దశబ్దంతో – దూర దూరాలకు ఎగిరిపడడం–అంతా స్పష్టంగా కనిపించింది. అంతశబ్దంమధ్యా బలహీనమయిన మనిషి కేక వినిపించిన గుర్తు.

త్వరగా ఆ ప్రాంతానికి చేరాలన్నా కాలు ఏక్సిలరేటర్‌ని తొక్కడానికి తిరస్కరించింది. స్తబ్ధమైన ఆ వాతావరణంలో ఒక్కసారిగా చొచ్చుకువచ్చిన ఆ చైతన్యం నన్ను నిశ్చేష్టుడినీ చేసింది. విమానంలాగ దూసుకువస్తున్న ఆ లారీ తప్పించుకోవడానికి – నా కారుని ఒడ్డుకి మళ్ళించాలని అల్లంతదూరంనుంచీ ప్రయత్నం చేసుకుంటూ వస్తున్నాను.

కాని యింతలో ఈ ప్రమాదం –

అయినా మరో రెండు క్షణాలకి నా కారు అక్కడికి చేరింది. దూరంగా కనిపిస్తున్న సరుగుడు తోటల్లోకి ఎవరో మనిషి పారిపోవడం కనిపించింది. బోర్లాపడినలారీలో డ్రైవరు కూర్చునే తలుపు తెరిచి వుంది. డ్రైవరుకి దెబ్బ తగలలేదు గావును. యిది ఎంత ప్రమాదమో, యజమానికి ఎంత నష్టమో గ్రహించి నట్టున్నాడు. గ్రహించి కాలికి బుద్ధిచెప్పాడు. క్షణంలో చెట్లమధ్య మాయమయాడు.

కాని – హఠాత్తుగా ఓ భయంకరమయిన, హృదయ విదారకమయిన దృశ్యం కళ్లముందు పడింది. కొన్ని టన్నుల బరువయిన ఆ కలప కింద మరి కొన్ని టన్నుల బరువయిన ఆ లారీ కింద – బ్రతుకుకి చివరి ప్రయత్నం చేస్తున్న ఓ నిస్సహాయుడి చెయ్యి కదలిక కనిపించింది. తెగిపోయిన బిందెపాముతోకలాగ ఆచెయ్యి–యింకా ఏ ఆశతోనో–ఏ బాధకో కదులుతోంది. ఆ నిర్భాగ్యుడి శరీరం–అంత బరువు కింద – ఆ యిసుకలో సజీవ సమాధి అయిపోయింది. ఎంతమంది వచ్చినా, ఎంత త్వరగా అతణ్ణి బయటకు తీసినా అతనిక బ్రతకడని తెలుసు. ప్రాణానికై విలవిలలాడే ఆ లిప్తలో అతనికీ ఆ ఆలోచనే వచ్చిందేమో. చెయ్యిమాత్రం గిల గిల లాడింది. అలసినట్టు – బరువెక్కింది. కదలడం తగ్గింది వంగిపోయింది. నేలమీద పాకింది. చివరకి కొట్టుకోవడం ఆగిపోయింది. ముఖమయినా తెలియని ఆ అజ్ఞాత వ్యక్తి మృత్యువుకి సాక్షిగా– ఆ దృశ్యాన్ని చూస్తూ అలానే నిలబడి పోయాను.

మరికొద్ది సేపట్లో – మనుషులు పోగవడం ప్రారంభించారు. దారిన పోతున్న ఓ జీపు ఆగింది. దగ్గర్లో ఉన్న గుడిసెల్లోంచి కొందరు పరుగునవచ్చారు. నేనప్పుడే చిత్తూరుకి 10 మైళ్ళ దూరాన వున్నాను. ఈ లెక్కన కంచి చేరాలంటే మధ్యాహ్నమయిపోతుంది. అయినా యాక్సిడెంటు జరగడం, ఆ వ్యక్తి చావు, డ్రైవరు పరారి చూసిన వాడిని కావడంచేత – పోలీసులు వచ్చేవరకూ ఆగడం అవసరమయింది. జీపులో వున్న మీసాలాయన – రోడ్డుపక్క కనిపించే మొండి రావి చెట్టునో,. తెగిపోయిన మర్రికొమ్మనో చూసినట్టూ – ఆ కలప లారీ, మృతుని చెయ్యినీ చూసి – "పోనీ వోయ్" అన్నాడు డ్రైవరుతో. పోతూ పోతూ పోలీసులకి అతను రిపోర్టు యిస్తానని చెప్పి వెళ్లాడు. కాని నాకెందుకో నమ్మకం కుదరలేదు. ఓ పది నిముషాలు చూసి నా కారులో నే–వెనక్కి రావాలనుకొన్నాను. అయితే ఆ అవసరం లేకపోయింది. మరో అరగంటలో పోలీస్‌వాన్ వచ్చింది.

వస్తూనే పోలీసులు లారీచుట్టూవున్న మనుషుల్ని దూరంచేశారు. వాకబు ప్రారంభమయింది. నాకు తెలిసినదంతా చెప్పాను. మృత్యువుని వింతకోణాల్లో విరివిగా చూసే సబ్‌యిన్‌స్పెక్టర్ ఆ

చేతినిచూసి "పూర్ మేన్. లారీలు క్క కూర్చుంటారీ రాస్కెల్స్-ఏ చెట్టుకి ద్దు కున్నా ముందు వీళ్లుచస్తారు – అ ్రివ రేడీ' – అన్నాడు.

చెప్పాను.

'ఎక్కడికి పోతాడుసార్. యీపా నే ఎక్కడోవుంటాడు. బ్రతకడం ాడి అదృష్టం. ఆ షాక్‌కి బెదిరిపో యి వుంటాడు' అన్నాడు.

మృత్యువు ఒక జీవితానికి అతివ ఖ్య మ్మయిన సంఘటన అయితే-అతనికి నం దిన కార్యక్రమం. మృత్యువుకి దగ్గ గా వస్తూ – పలకరిస్తూ – దాని పై శా క దృశ్యాన్ని తరుచు చూస్తూ సాగిపో ం టూరు వాళ్లు.


పోలీసుల రాకతో చాలా విషయ లు తెలిశాయి. లారీ మీద పేరు ప్రకా – అది ఎవరో మునిస్వామి నాయుడు ారీ అని తేలింది. ఊరు దగ్గర్లోనే – అం దు మైళ్లలో వుంది. బయలుదేరిన పావు ంటు లోనే ఈ దుర్ఘటన జరిగిపోయిం న్న మాట. యజమానికి చెప్పిరమ్మని పు యిచ్చి డ్రైవర్ని పంపాడు సబ్ ిన్స్పెక్టర్.

ఛనిపోయిన వ్యక్తిలో – కని చే చేతి వేలికి – రెండు ధగ ధగా మె సే రవ్వలు పొదిగిన వుంగరంవుంది. దగ్గ గా పరిశీలించిన పోలీసు ఈ వార్త చెప్పా ు. బంగారం కూడా కొత్తగా మెరుస్తో ది. యిటీవలే చేయించుకున్న వుంగరం.

'ఎక్కడో కొట్టేసి వుంటాడు ద ంగ రాస్కెల్. కూలీ వెధవకి ఉం రం ఏమిటి?' అన్నాడు సబ్ యిన్స్పెక్ ర్.

కలప మోసుకునే కళాసీకి 'వుంగ ం' పెట్టుకోవడం అర్హత లేని విలా ం. స్తోమత లేని సరదా. నలుగురి అపహా ్య నికి అవకాశం. కూలీ చచ్చిపోయిన – అతని కళ్లు 'బారెడు' వుండడానికి ు లేదు. ఆ చేతివేళ్లు బలంగా–నల్లగా మె కు ల్లాగా వున్నాయి. బలమైనవాడే. ట న్నుల కలప బరువు సాయం ో మృత్యువు వాడిని లొంగదీసింది. తి మణికట్టుమీద 'నాగులు' అని 'ప ' కనిపించింది' యిప్పుడు పేరుకూడా ర్థ మయింది.

పోలీసు జీపులో నల్ల శానం ాయి లాంటి మనిషి దిగాడు. కారు నలుపులో వున్న ఆ శరీరాన్ని అంటి పెట్టుకొని తెల్లటి గ్లాస్కో అడ్డపంచె, సిల్కులాల్చీ, చెవులకి బంగారు తీగెలూ, పళ్ళు గార పట్టి నల్లగా వున్నాయి. నుదిటిన ఎర్రటి బొట్టు. దిగుతూనే-లబో దిబో మంటూ లారీ దగ్గరికి పరిగెత్తాడు. కలపంతా వుందో లేదో చూసుకున్నాడు. పేలి పోయిన నాలుగో చక్రం మెరుని పసి పిల్లను మెత్తగా స్పృశించినట్టు చెయ్యి ఆనించివాపోయాడు. యాక్సిడెంటు చేసి-వేలకివేలు నష్టంతెచ్చిన ఆ డ్రైవరుగాడు (అక్బరట పేరు) – తిట్టుకున్నాడు. అక్క డికీ చాలలేదు.



గొల్లపూడి మారుతీరావు

సరాసరి సబ్ యిన్స్పెక్టరు దగ్గరికి వచ్చి – 'మీరు ఆ డ్రైవరుని వెదికి పట్టు కొని నాకు నష్టపరిహారం యిప్పించాలి' అంటాడు.

'త్వరగా యీ కలప తీసుకువెళ్ళే పర్మిషన్ యిస్తే – ఏర్పాట్లు చేసు కొంటాను. లేకపోతే కాంట్రాక్టు పోతుంది' అని మొత్తుకుంటాడు.

'లారీ కింద శవం ఉంది శేట్!' అన్నాడు సబ్ యినస్పెక్టర్.

అదేదో చీమో, దోమో అయినట్టు చేతులు ఊపి, విసుక్కొని – 'ఉండక ఏం చేస్తుంది సార్ – ఆ వెధవ ఎప్పుడూ లారీమీదే కూచొంటాడు. తెల్లారాక బయలుదేర మన్నాను. వెధవలు తప్ప తాగి నాలుగో ఝామునే బయలు దేరారు. నా కొంపమీదకు తెచ్చారు.' ఏసలో వాళ్లని తిడుతూ ఏడుస్తున్నాడు. చెమటతో వొళ్లంతా ముద్దయింది. సన్నటి సిల్కుపొర – వొంటికి అంటుకు పోయింది. చేతికి వున్న నాలుగు పొడి ఉంగరాలూ – నుదురు తుడుచుకొంటు న్నప్పుడల్లా గరవరలాడుతూ మెరుస్తు న్నాయి.

ఈ నాగులు మీదగర ఎన్నేళ్ళబట్టి పనిచేస్తున్నాడు సార్?"

"ఏమో – నాదగ్గర నలభైమంది పని వాళ్లున్నారు. ఎవరోచెప్తే ఎప్పుడో చేర్చు కున్నాను. యిలా నా నెత్తికితెస్తాడంటే అప్పుడే పొమ్మనేవాడిని."

చచ్చిపోయినవాడితో సాన్నిహిత్యం వెల్లడించడానికే తిరస్కరించాడు ముని స్వామి. అతనికళ్లూ, ముఖమూ – అతని మనస్సుతో ఏకీభవించాయి.

చావులోకూడా యజమాని సాను భూతికి నోచుకోని నాగులు శవాన్ని యిప్పుడు చీమలు పరామర్శిస్తున్నాయి.

"పోనీ వీడెక్కడ వుంటున్నాడో తెలుసా?"

"ఏమో – తాగుబోతు వెధవ – ఎక్కడ వుంటాడో ఏమిటో?"

ఇంతలో చుట్టూమూగిన జనంలో ఎవరో అన్నారు: 'అడిని నాకు తెలును బాబూ' అంటూ.

సన్నగా – పేనులాగ వున్నమనిషి మాట్లాడాడు.

'అల్లక్కడ చెట్టుకింద వుండే టీ బడ్డీ నాదేబాబూ – ఆడెప్పుడూ నాకాడే టీ కొట్టించేవాడు. మొన్నయీ వుంగరం నాకు సూపించాడు. ఆడు నాగులే. ఆ కొండ మలుపుకాడ గూడెం లోనే ఆడి పెళ్లాం, అప్పా, తల్లి అంతా వుండారు.'

నాగులు టీ తాగే అలవాటూ, నలు గురి దృష్టిలో విలాసంగా కనిపించే వుంగరం– వాడిని గుర్తుపట్టించింది. అంత

చేతినిచూసి "పూర్ మేన్. లారీలు ఎక్క కూర్చుంటారీ రాస్కెల్స్-ఏ చెట్టుకిగు కున్నా ముందు వీళ్లుచస్తారు - ఆ డ్రై రేడీ" - అన్నాడు.

చెప్పాను.

"ఎక్కడికి పోతాడుసార్. యీపక్క ఎక్కడోవుంటాడు. బ్రతకడం వా అదృష్టం. ఆ షాక్ కి బెదిరిపో వుంటాడు" అన్నాడు.

మృత్యువు ఒక జీవితానికి అతిముఖ్యమయిన సంఘటన అయితే-అతనికి దైనందిన కార్యక్రమం. మృత్యువుకి దగ్గర వస్తూ - పలకరిస్తూ - దాని పైశాచిక దృశ్యాన్ని తరుచు చూస్తూ సాగిపోతుంటారు వాళ్లు.


పోలీసుల రాకతో చాలా విషయాలు తెలిశాయి. లారీ మీద పేరు ప్రకారం - అది ఎవరో మునిస్వామి నాయుడుగారిది అని తేలింది. ఊరు దగ్గరలోనే - అయిదు మైళ్లలో వుంది. బయలుదేరిన పావుగంటలోనే ఈ దుర్ఘటన జరిగిపోయిందన్న మాట. యజమానికి చెప్పిరమ్మని పురమాయిచ్చి డ్రైవర్ని పంపాడు సబ్ ఇన్‌స్పెక్టర్.

చనిపోయిన వ్యక్తిలో - కనిష్ఠ చేచేతి వేలికి - రెండు ధగధగా మెరిసే రవ్వలు పొదిగిన వుంగరంవుంది. దగ్గరగా పరిశీలించిన పోలీసు ఈ వార్త చెప్పాడు. బంగారం కూడా కొత్తగా మెరుస్తోంది. యిటీవలే చేయించుకున్న వుంగరం.

'ఎక్కడో కొట్టేసి వుంటాడు దొంగ రాస్కెల్. కూలీ వెధవకి ఉంగరం ఏమిటి ?' అన్నాడు సబ్ యిన్‌స్పెక్టర్.

కలప మోసుకునే కళాసీకి 'వుంగరం' పెట్టుకోవడం అర్హత లేని విలాసం. స్తోమత లేని సరదా. నలుగురి అపవాదానికి అవకాశం. కూలీ చచ్చిపోయినా - అతని కళ్లు 'బారెడు' వుండడానికి వీలు లేదు. ఆ చేతివేళ్లు బలంగా-నల్లగా మొద్దుల్లాగా వున్నాయి. బలమైనవాడే. వెన్నిటన్నుల కలప బరువు సాయంతో మృత్యువు వాడిని లొంగదీసింది. చేతి మణికట్టుమీద 'నాగులు' అని 'పచ్చ' కనిపించింది' యిప్పుడు పేరుకూడ అర్థమయింది.

పోలీసు జీపులో నల్ల శానంరాయి లాంటి మనిషి దిగాడు. కారు నలుపులో వున్న ఆ శరీరాన్ని అంటిపెట్టుకొని తెల్లటి గ్లాస్కో అడ్డపంచె, సిల్కులాల్చీ, చెవులకి బంగారు తిగెలూ, పళ్ళు గార పట్టి నల్లగా వున్నాయి. నుదిటిన ఎర్రటి బొట్టు. దిగుతూనే-లబో దిబో మంటూ లారీ దగ్గరికి పరిగెత్తాడు. కలపంతా వుందో లేదో చూసుకున్నాడు. పేలిపోయిన నాలుగో చక్రం టైరుని పసి పిల్లను మెత్తగా స్పృశించినట్లు చెయ్యి ఆనించిచూపోయాడు. యాక్సిడెంటు చేసి-వేలకివేలు నష్టంతెచ్చిన ఆ డ్రైవరుగాడు (అక్బరట పేరు) - తిట్టుకున్నాడు. అక్కడికి చాలలేదు.



గొల్లపూడి మారుతీరావు

సరాసరి సబ్ యిన్‌స్పెక్టరు దగ్గరికి వచ్చి - 'మీరు ఆ డ్రైవరుని వెదికి పట్టుకొని నాకు నష్టపరిహారం యిప్పించాలి' అంటాడు.

'త్వరగా యీ కలప తీసుకువెళ్లే పర్మిషన్ యిస్తే - ఏర్పాట్లు చేసుకొంటాను. లేకపోతే కాంట్రాక్టు పోతుంది' అని మొత్తుకుంటాడు.

'లారీ కింద శవం ఉంది శేఠ్!' అన్నాడు సబ్ యినస్పెక్టర్.

అదేదో చీమో, దోమో అయినట్టు చేతులు ఊపి, విసుక్కొని - 'ఉండక ఏం చేస్తుంది సార్ - ఆ వెధవ ఎప్పుడూ లారీమీదే కూచొంటాడు - తెల్లారాక బయలుదేర మన్నాను. వెధవలు తప్ప తాగి నాలుగో ఝామునే బయలుదేరారు. నా కొంపమీదకు తెచ్చారు.' ఏసలో వాళ్లని తిడుతూ ఏడుస్తున్నాడు. చెమటతో వొళ్లంతా ముద్దయింది. సన్నటి సిల్కుపొర - వొంటికి అంటుకుపోయింది. చేతికి వున్న నాలుగు పొడి ఉంగరాలూ - నుదురు తుడుచుకొంటున్నప్పుడల్లా గరవరలాడుతూ మెరుస్తున్నాయి.

ఈ నాగులు మీదగర ఎన్నేళ్ళబట్టి పనిచేస్తున్నాడు సార్ ?"

"ఏమో - నాదగ్గర నలభైమంది పనివాళ్లున్నారు. ఎవరోచెప్తే ఎప్పుడో చేర్చుకున్నాను. యిలా నా నెత్తికితెస్తాడంటే అప్పుడే పొమ్మనేవాడిని."

చచ్చిపోయినవాడితో సాన్నిహిత్యం వెల్లడించడానికే తిరస్కరించాడు మునిస్వామి. అతనికళ్లూ, ముఖమూ - అతని మనస్సుతో ఏకీభవించాయి.

చావులోకూడా యజమాని సానుభూతికి నోచుకోని నాగులు దేహాన్ని యిప్పుడు చీమలు పరామర్శిస్తున్నాయి.

"పోనీ వీడెక్కడ వుంటున్నాడో తెలుసా ?"

"ఏమో - తాగుబోతువెధవ - ఎక్కడ వుంటాడో ఏమిటో ?"

ఇంతలో చుట్టూమూగిన జనంలో ఎవరో అన్నారు: 'అడిని నాకు తెలుసు బాబూ' అంటూ.

సన్నగా - పేనులాగ వున్నమనిషి మాట్లాడాడు.

'అల్లక్కడ చెట్టుకింద వుండే టీ బడ్డీ నాదేబాబూ - ఆడెప్పుడూ నాకాడే టీ కొట్టించేవాడు. మొన్నయీ వుంగరం నాకు సూపించాడు. ఆడు నాగులే. ఆ కొండ మలుపుకాడ గూడెంలోనే ఆడి పెళ్లాం, అప్పా, తల్లి అంతా వుంటారు.'

నాగులు టీ తాగే అలవాటూ, నలుగురి దృష్టిలో విలాసంగా కనిపించే వుంగరం- వాడిని గుర్తుపట్టించింది. అంత

తన్ను గుర్తు పట్టడానికి – చెప్పుకోడానికి అక్కడెవరికీ ఏదీ గుర్తురాలేదు–

"థాంక్యూ" అనబోయాడు సబ్ యిన్స్పెక్టరు.

నేను వెళ్లొస్తానన్నాను. నా పనికి ఆలస్యం అయిపోతోంది. బయలుదేరాలి. అటు వెళ్తూ– నాగులు కుటుంబానికి యీ వార్త చెప్పిపోతా"నని బయలుదేరాను.

గూడెం అంతా ముప్పై గడప. అన్నీ పాకలు. ఒక వరస లేకుండా అక్కడా– అక్కడా వున్నాయి. పాకలమధ్య దట్టంగా పేరుకుపోయిన నల్లటి బురద. దుర్వాసన. కారుదూరంగా ఆపి గూడెంలోకి నడిచాను.

నాగులు యిల్లు కనుక్కోవడం అంత కష్టమనిపించలేదు. వాడి యింటి ముందు సైకిలు పాకకి చేరేసి వుంది. అలాంటి గూడెంలో లారీలో పనిచేసే వాడికి పెద్ద హోదా. వాడికి ఒక సైలుకి కూడా వుండొచ్చు. అక్కడికి వెళ్లి అడిగాను– తడికెప్పి బయటికి వచ్చిన ముసల్ది బయటికి తల పెట్టింది.

'యిదే – ఏంటి?' అని కొట్టవచ్చినట్టు అడిగింది.

ఆ ప్రశ్న అడిగిన వ్యక్తి మీదకంటె– నాగులుమీద కోపం, అసహ్యం ఎందుకో ఆ ప్రశ్నతో నాకు పట్టుకొచ్చాయి. పైపెచ్చు నిర్లక్ష్యం, విసుగూ కనిపించాయి.

'యిదే నాగులు యిల్లయితే ఓ వార్త చెప్పడానికి వచ్చాను' అన్నాను.

'ముత్తెమ్మ గురించా?' అనడిగింది ముసల్ది వెంటనే.

అది నాగులు భార్య పేరని ఊహించాను.

'కాదు. నాగులు గురించే,'

మాట పూర్తవకుండానే పిడుగులాంటి మనిషి లోపల్నుంచి వచ్చి నిలబడ్డాడు. 'ఆడిగురించి మాకేటి సెప్పొద్దు. ఆ ఎదవ గురించి మేం యినదల్చుకోలేదు' – అన్నాడు.

'నాగులు చచ్చిపోయాడు.'

అంతే. యిద్దరూ ఒక్కసారి గతుక్కుమన్నారు. ఒక్కసారి ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ముసల్దిలేచి నిలబడింది అదినాగులుతల్లేఅయితే యీపాటికిభోరు మనేది. ఆ కళ్ళల్లో దుఃఖం కంటె ఆశ్చర్యం, దిగ్భ్రమ తెలిసింది. అది తల్లేకాదు. యితను తోబుట్టువూ కాదు. అతని మాటతో ఆఅనుమానమూ తీరిపోయింది–

"సత్తే సచ్చాడు లంజకొడుకు" అన్నాడు.

"నువ్వారుకోరా సుబ్బన్నా" అంది ముసల్ది. "బతికున్నన్నాళ్లు నా కూతురు మనువు గంగపాలు సేశాడు. ఉన్న ట్టుండి. దొంగ సావు సచ్చాడు" అని గొణిగింది.

యిప్పుడు నాగులుకి వీళ్లకి సంబంధం అర్థమయింది. సుబ్బన్న బావమరిది అయి వుంటాడు. యింకాబుసలుకొడుతున్నాడు.

సుబ్బన్నకి చెల్లెలంటె తగనిప్రేమ అయివుండాలి. సరిగా చెల్లెల్ని ఏలుకోని కారణంగా బావమరిదిమీద కోపం పెంచుకొని వుంటాడు.

అయితే నాగులు పెళ్లాన్ని ఎందుకు సరిగ్గా ఏలుకోలేదు ?

"ఆడు సావకపోతే నేనే ఆ పని చేసే వాణ్ణి. దొంగనాయాలు—"

నాగులు ఎలాచచ్చిపోయాడో ఎవరికీ పట్టినట్టు లేదు. అయినా చెప్పాను. బయటికి కనిపించిన చెయ్యినిబట్టి–ఎలా గుర్తుపట్టిందీ చెప్పాను.

"అవున్రోయ్. సేతికి వుంగరం–" అంది ముసల్ది.

"ఆడు పోతేపోయాడు. వుంగరం పోలీసులు దొబ్బేస్తారు. వుండు వస్తా" అని సైకిలు తీసుకుని బయల్దేరిపోయాడు అంతలోకే.

ముసలమ్మ సన్నగా ఏడవడం ప్రారంభించింది. నాగులు పోయినందుకుకాదు. నాగులులాంటివాడికి తనకూతుర్ని కట్టినందుకూ, వాడి చేతుల్లో అది సుఖపడనందుకూ, సుఖపెట్టకుండానే చచ్చిపోయినందుకూ. ఆమెను విన్నవాళ్ళకి– ఆమెను సుఖపెట్టాలేమోనన్న భయంతో నాగులు కావాలని చచ్చిపోయాడా ? అనిపించేటట్టుంది ధోరణి. కాని ఒక్కసారి అన్ని టన్నుల కింద నలిగిపోయిన వాడిశరీరం ముసల్దిచూస్తే– ?

ఏమయినా, చచ్చిపోయిన వాడి కి కావలసిన సానుభూతి యీ యింట్లో మిగుల్చుకోలేదు నాగులు.

"ముత్తమ్మ ఎక్కడ ?"

"ఏమో. ఎవడికి తెల్సు. అది వాడి లంజ. ఎక్కడుందో ?"

నాగులు విషయం మరొకటి అర్థమయింది. ముసలమ్మ, సుబ్బన్న కోపానికి కారణమూ తెలిసింది.

"మరి పెళ్లాం ఎక్కడుంది?"

"ఎండుపుల్లలు ఏరుకుందికి పోనాది మా రాజమ్మ. అదో పిచ్చిమాలోకం."

సందులు తప్పించుకు బయటపడ్డాను. గూడానికి కొంచెం దూరంగా, మెయిన్ రోడ్డుకి పక్కగా చిన్న కిళ్లీ బడ్డీ వుంది. ఉంగరాలు తిరిగిన జుత్తూ, జబర్దస్తీగా పెంచిన మీసం తిప్పుకొన్న వ్యక్తి దాని యజమాని. బుగ్గనిండా కిళ్ళీ పెట్టుకొని– ఎవరో ఆడదానితో మాట్లాడుతున్నాడు. ఆమె వయస్సు ముప్పై దాటి వుంటుంది. వాడి చూపుల్లో ఆకలీ, ఆమె చూపుల్లో ఆహ్వానం చూశాక – ఒక్కసారి ఆగాను. వాడిచ్చిన సోడాని ఆప్యాయంగా తాగుతూ, తుళ్ళుతూ కబుర్లు చెప్తోంది. దూరంగా ఒక రిద్దరు బస్సుకోసం నిలబడ్డారు.

దగ్గరికి వచ్చి – "నీ పేరు ముత్తమ్మేనా ?" అని అనుమానంగానే అడిగాను.

ముత్తమ్మ తుళ్ళి పడింది. ఒక్క క్షణం భయపడింది కూడాను. హఠాత్తుగా ఎవరో పేరు తెలుసుకు వచ్చి పలకరించేసరికి బిత్తరపోయింది. గిరజాల జుత్తు మొదట ఆశ్చర్యం నుంచి తేరుకున్నాడు.

"అదేనండి "ముత్తు" అంటే" అన్నాడు.

ఒకసారి ముత్తమ్మను జాగ్రత్తగా గమనించాను. గూడెంలో చాలా మంది కనిపించారు నాకు. యాక్సిడెంటు జరిగిన చోట చాలా మందిని చూశాను. కాని అందర్లోకి ముత్తమ్మే తెల్లగా, వొళ్లుగా, రాణీలాగ వుంది. చిలకలాగ – ఆకుపచ్చ చీరె కట్టుకుంది. ముక్కుకి రవ్వల నత్తు. ఎర్రగా పండిన పెదవులూ. అందగత్తెకాదు కాని ఆకర్షించే బిగువయిన వొళ్ళు ముత్తుది.

'నాగులు చచ్చిపోయాడు' అన్నాను మెల్లగా.

"ఏ నాగులు ?" అని వెంటనే ప్రశ్నించింది.

నేను తెల్లబోయాను. రాజమ్మ జీవితాన్ని మంటగలిపికూడా ముత్తమ్మతోనే బ్రతికిన నాగులు – గుర్తురానంత పాత మనిషి అయిపోయాడు దానికి !

కాని గుర్తుపట్టింది– "బస్సు కంపెనీ నాగులా"—

తలూపాను.

తనతో నాగులు సంబంధం నాకు తెలీదను కొన్నట్టుంది.

నిర్లక్ష్యంగా తలాడించింది.

"అడో పొగరుమోతుఎదవ– ఎవడ్నో ఎదిరించివుంటాడు. సావు దెబ్బలు తినివుంటాడు."

నేను బాధపడ్డాను.

"లారీకిందపడి చచ్చిపోయాడు"—

"అడి పెళ్ళానికి చెప్పండిబాబూ–మాకు చెప్తే ఏటిలాభం?" అన్నాడు గిరజాల జుత్తు.

ముందుకు వెళ్ళబోయి – కావాలనే ఒకప్రశ్న వేశాను ముత్తమ్మని— "ఏం నాగులు మంచివాడుకాదా ?"

"కట్టుకొన్న పెళ్ళాన్ని కాదన్నవాడు అడు మనిషేటండి. ఇంటిని కట్టుకోలేని వాడు వూరుని ఏలుకొంటాడంటే ఎవరు నమ్ముతారు?"

నవ్వొచ్చింది నాకు. కట్టుకొన్న పెళ్ళాన్ని కాకుండాచేసిన ముత్తమ్మే— యీ మాటనడం మరీవిచిత్రం. సానికూడా – తన బ్రతుకులో ఒక విచిత్రమైన "నీతి"ని సృష్టించుకొంటుంది. అవినీతిలో కూడా "నిజాయితీ"ని ఊహించుకొంటుంది. ముత్తెమ్మని సంతోషపెట్టడానికి పెళ్ళాన్ని దానిముందే ఎన్నోసార్లు తిటవుంటాడు నాగులు. అలా పెళ్ళాన్ని [illegible]ంద్వారా–నాగులు నైతికస్థాయి నిర్ణయించుకొంది. కానీ – పెళ్ళాంతో నాగులు సుఖంగాబ్రతకడం ముత్తమ్మ ఉద్దేశంకాదు.

అవినీతిలోకూడా "నీతి"ని చూపలేకపోయిన నాగులు ఆమె కన్నీటిచుక్కకి నోచుకోలేకపోయాడు,

గిరజాల జుత్తు పెదవులమీద మందహాసం గుర్తించాను. కారులో బయలుదేరాను. అప్పటికే చాలా ఆలస్యమయింది. త్వరగా వెళ్ళాలని తొందరపడుతున్నాను. కాని అదేమిటో, ఆ రోజు అన్నీ అవాంతరాలే వచ్చి పడ్డాయి. కారు ఫర్లాంగు దూరం వెళ్ళిందో లేదో ఆగిపోయింది. దాదాపు అరగంటపైగా తంటాలు పడ్డాను. పాతకారు నా ప్రాణంతీసింది. తీరా లోపం సవరించుకొన్నాక కార్బొరేటర్‌లో నీళ్ళు తక్కువయాయి. సీసా తీసుకొని, దారి పక్కన ఉన్న – చెరకు తోట వేపు దిగాను. బాగా రెండుమూడు వందల గజాలు దాటాక దిగుడు బావి దగ్గర మనుషులు కనిపించారు. పొలానికి నీళ్ళుతోడే మనుషుల దగ్గర కడవలుపట్టుకొని ఒకరిద్దరు ఆడంగులు నిలబడ్డారు. సీసాలు నింపుకొని– రెండడుగులు వెయ్యబోయేసరికి – "రాజమ్మా" అన్న పిలుపు వినిపించి ఏదో గుర్తొచ్చినట్టు ఆగాను. ఇటు తిరిగితే – దగ్గర్లో రెండు చేతులూ దోసిటపట్టి నీళ్ళు తాగుతోంది రాజమ్మ. పక్కనే కట్టెల మోపు కనిపించింది. ముఖాన ఎర్రటి బొట్టు. రాజమ్మ ముఖంలో అందంలేదు. మట్టికి బొత్తిగా నల్లబడ్డ తెల్లచీరె, నల్లటి ముఖం –నుదుటిన మాత్రం ఎర్రటి కెంపులాంటి బొట్టు. మనిషి నిండుగా కనిపించింది.



కట్టెలమోపు నెత్తిన పెట్టుకొని రెండు అడుగులు ముందుకు వేసింది. "చూడమ్మా – ఆ గూడెంలో నేనానీ యిల్లు" అని పలకరించాను.

ఇప్పుడు నన్ను గుర్తించి తెల్లబోయింది. కళ్ళు మాత్రం నిండుగా అందంగా వున్నాయి.

"ఓ" అంది.

"నాగులు నీ కేమవుతాడు ?"

నల్లటి ముఖంలో సిగ్గు అర్థమయింది. స్త్రీత్వపు గుర్తు ఎలాంటి స్త్రీ నయినా అందగత్తెను చేస్తుంది. నుదుటిమీద ఎర్రటి బొట్టుని చూసి – ఆ క్షణంలోఆమెపట్ల జాలికలిగింది

చెప్పవలసిందేదో చెప్పాను. అంతే. కట్టెల మోపు నేలనపడేసి – కొంగు నోటికి నొక్కుకుంది. చూస్తూనే – ఎర్రబడ్డ కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి. రాజమ్మ తల్లిలాగే నాగుల్ని పది తిడుతుందేమోనని ఎదురు చూశాను. ముఖ్యంగా తనని కాదని ముత్తమ్మ దగ్గరికి పోయినభర్తని దుయ్యపడుతుందేమోననుకున్నాను. కాని అలాకాదు. చెడిపోయిన కుర్రాడు తప్పిపోతే – వాడిలో మంచితనాన్ని గుర్తు చేసుకు ఏడ్చే తల్లిలాగ – గోల పెట్టింది. మోపుమీద చతికిలబడి కళ్ళు ఒత్తుకుంది.

కాస్త ఆగి ఒక ప్రశ్న – ఆ క్షణంలో వెయ్యకూడనిదైనా వేశాను – "నాగులు అంటే నీకు కోపంలేదా ?"

---

● ఒకటోక్లాసు లెక్కలమేష్టారు : "రామూ ! ఇక్కడ రెండుగుడ్లు పెట్టాననుకో, అక్కడ మూడుగుడ్లు పెట్టాననుకో, మొత్తం నేను ఎన్నిగుడ్లు పెట్టానన్నమాట ?"

రాము : "మేష్టారూ ! మనుషులుకూడా గుడ్లుపెడతారాండి ?"

తెల్లబోయి నావేపు చూసింది నాగులు గురించి నాకెంత తెలుసో బేరీజ వేస్తోంది గావును.

'నాకంతా తెలుసులే చెప్పు. మీ అమ్మనీ, ముత్తమ్మనీ, అందర్నీ కలిశాను అన్నాను ధైర్యంచెప్తూ.

'ఆడు మంచోడే బాబూ - అమ్మకీ అన్నకీ వాడు నన్ను సరిగ్గా ఏలుకోలేద: గుర్రు. మా బాధ అళ్ళకి తెలీదు. నాక పిల్లల్లేకపోతే నేనే ఏడవాల. ఆడెందుక ఏడవాల, ముత్తమ్మదగ్గరికి పోయాడు మగాడు. అళ్ళకి ఎదురుసెప్పిబతగ్గలవా

'అయితే నాగులు ముత్తమ్మదగ్గరికి పోవడం నీకిష్టమేనా ?'

"ఇష్టంలేకపోతే ఆగుతారా బాబూ— అళ్ళు మగాళ్లు. నూసీనూడనట్టు సద్దుకుపోవాల' అని ముందుకువంగి.

"నేనంటే ఆడికి మనసేబాబూ. నన్నెప్పుడూ ఆడు కొట్టలేదు. ఓ మాటనలేదు. గూడానికి వచ్చినా యింటికి చేరేవాడు కాదు— అంతే.'

కళ్లు తుడుచుకొని-అంతలో గుర్తొచ్చినట్టు అడిగింది. 'ఆడిచేతికి రవ్వలవుంగరం చూశారాబాబూ'—

Hearty Deepavali Greetings :

**PIONEER AUTOMOBILES**

HEAD OFFICE:

**Congress Office Road : : VIJAYAWADA-2**

Grams: 'AUTOMOBILE' P. B. No. 352

Phones: Office: 3844

Res: 4414

BRANCH:

**Raja Ramamohanaroy Road**

**VISAKHAPATNAM-1**

Phones; Office; 2224 - Res; 2242

తలూపాను.

"అది నేనే చేయించి పెట్టాను. పెట్టి వారమయినా కాలేదు."

"నీ కంత డబ్బెక్కడిది ?"

"నాకేటి బాబూ - సంపాదించాలా - సావాలా?- మా అన్న యింటిని నూను కుంటాడు. నా డబ్బంతా అడికిస్తానని తిడుతూ వుంటారు."

రాజమ్మ అమాయకత్వం కంటె - సతీత్వం మీద ఆమె రూఢిగా ఏర్పరచుకొన్న విశ్వాసం, నమ్మకం అర్థమయింది.

నాగులుపట్ల నలుగురి దూషణనుంచి - కనీసం - ఆమె మనస్సులో నయినా అతణ్ని క్షేమంగా కాపాడుకుంది.

ఉన్నట్టుండి తొందరగా లేచి గూడెం వేపు పరుగెత్తింది.

పరిగెత్తుతున్న ఆమెను చూస్తూ అనుకున్నాను - నాగులు చచ్చిపోతూ-ఒక్క ఉంగరాన్నే కాదు, మరో అందమయిన గుర్తుని కూడా వదిలిపోయాడని. అయితే ఆ గుర్తు ఆమె మనస్సుకే ప్రత్యేకం.

కంచినుంచి మర్నాడుదయం తిరిగి వచ్చేటప్పుడు అక్కడ లారీ కనిపించలేదు. కలప కనిపించలేదు. నాగులు చెయ్యి కనిపించలేదు. చిత్తూరు వస్తూనే పేపరు చూసినప్పుడు అయిదో పేజీలో ఓ మారు మూల చిన్న అక్షరాలుమాత్రమే కనిపించాయి. 'చిత్తూరుకి పది మైళ్ళ దూరంలో ఒక లారీ బోల్తాపడింది. డ్రైవరు పరారయిపోయాడు. లారీమీద కూర్చున్న ఒక 'కూలివాడు' చని పోయాడు.'

నాగులు రాజకీయ నాయకుడు కాడు. సాహితీవేత్త కాదు. సంగీత విద్వాంసుడు కాదు. కనీసం ధనవంతుడయినా కాడు. యజమాని దృష్టిలో, పిల్లనిచ్చిన వాళ్ల దృష్టిలో, సుఖాన్నిచ్చిన వాళ్ల దృష్టిలో వాడొక అసమర్థుడు, చేతకానివాడూను!

కట్టుకున్న పెళ్లాం దృష్టిలో కమ్మని కలలాగ ఉన్నంత మాత్రాన ప్రపంచం గుర్తుంచుకోవలసిన అవసరమేమీ లేదు.

●●●